సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ
డిజిటల్
సోమవారం, ఏప్రిల్ 22, 2024



- ఓటమిని కేసీఆర్, కేటీఆర్ ఇంకా అంగీకరించడం లేదన్న కిషన్ రెడ్డి
- లిక్కర్, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో బీఆర్ఎస్ కూరుకుపోయిందని విమర్శ
- బీఆర్ఎస్ పూర్తిగా బలహీనపడిందని వ్యాఖ్య

బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా బలహీన పడిందని... ఆ పార్టీ పని అయిపోయిన ట్టేనని కేంద్ర మంత్రి, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. గులాబీ పార్టీ ఓడిపోయి ఐదు నెలలు గడిచినా.. కేసీఆర్, కేటీఆర్ ఇంకా ఓటమిని అంగీకరించలేదని ఎద్దేవా చేశారు. ఎన్నికల ప్రచారంలో బీజేపీ అన్ని పార్టీల కంటే ముందుందని... అభ్యర్థులను కూడా అందరి కంటే ముందే ప్రకటిం చామని చెప్పారు. కవిత లిక్కర్ కేసు, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో బీఆర్ఎస్ కూరు కుపోయిందని అన్నారు. బీఆర్ఎస్ కీలక నేతలు పార్టీని వీడుతుండటంతో కేసీఆర్ లో ఫ్రస్ట్రేషన్ పెరిగిపోయిందని చెప్పారు. గెలిచిన ఎమ్మెల్యేలను కూడా నిలబెట్టుకోలేని పరిస్థితిలో బీఆర్ఎస్ ఉందని అన్నారు. జైశ్రీరామ్ నినాదం అన్నం పెడుతుందా? ఉద్యోగాలను ఇస్తుందా? అని కేటీఆర్ అంటున్నారని విమర్శించారు. లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు.

- తెలంగాణ ప్రభ, హైదరాబాద్

# కేసీఆర్‌లో.. ఫ్రస్ట్రేషన్ పెరిగిపోయింది

ఎమ్మెల్యేలను కూడా కాపాడుకోలేకపోతున్నారు
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

రిపోర్టర్లు కావలెను

సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక' ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, నిజామాబాద్ జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజక వర్గాల వారీగా ఆర్సీలు కావలెను

మెదక్ ఉమ్మడి జిల్లా..
ఆందోల్, గజ్వేల్, జహీరాబాద్, దుబ్బాక, నర్సాపూర్, నారాయణ్‌ఖేడ్, పటాన్‌చెరు, మెదక్, సంగారెడ్డి, సిద్ధిపేట నియోజకవర్గాలకు ఆర్సీలు కావలెను

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్: 99854 44342



2 లో..

- ఆరోగ్య బీమా పాలసీ కొనుగోలుకు వయో పరిమితి ఎత్తివేత
- నోటిఫికేషన్ జారీ చేసిన ఐఆర్ డీఏఐ గతంలో 65 ఏళ్ల వయసు వరకే హెల్త్ పాలసీ కొనుగోలుకు అవకాశం
- ఇప్పుడా నిబంధన ఎత్తివేత

## భారత్ లో ఇక ఏ వయసు వారైనా ఆరోగ్య బీమా పాలసీ తీసుకోవచ్చు!

కాలిన చెట్లను సంరక్షించే మార్గాలు అన్వేశించాలి

3 లో..

- తాడూర్‌లో కాలిన తాడిచెట్లను పరిశీలించిన వినోద్ కుమార్
- వర్షాకాలంలోగా తాటిచెట్లు చిగుర్లు రాకుంటే వీటి స్థానంలో పొట్టి తాళ్ళు పెట్టిస్తా
- గీతా కార్మికులు ఉపాధి కోల్పోయారు
- ప్రభుత్వం తక్షణమే సాయమందించాలని కలెక్టర్‌కు ఫోన్



## గీతా కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

# భారత్ లో ఇక ఏ వయసు వారైనా ఆరోగ్య బీమా పాలసీ తీసుకోవచ్చు!

- ఆరోగ్య బీమా పాలసీ కొనుగోలుకు వయో పరిమితి ఎత్తివేత
- నోటిఫికేషన్ జారీ చేసిన ఐఆర్ డీఏఐ గతంలో 65 ఏళ్ల వయసు వరకే హెల్త్ పాలసీ కొనుగోలుకు అవకాశం
- ఇప్పుడా నిబంధన ఎత్తివేత



**తెలంగాణ ప్రభ, (నేషనల్ డెస్క్) :** భారత్ లో ఇక ఏ వయసు వారైనా హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలు కొనుగోలు చేయవచ్చు. ఇప్పటివరకు భారత్ లో 65 ఏళ్ల వయసు వరకు మాత్రమే హెల్త్ పాలసీలు తీసుకునే అవకాశం ఉంది. అయితే, ఇప్పుడా నిబంధనను ఎత్తివేశారు. 65 ఏళ్లకు పైబడిన వృద్ధులు సైతం ఆరోగ్య బీమా పాలసీలను కొనుగోలు చేయవచ్చు. ఈ మేరకు ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్ మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్ డీఏఐ) ప్రకటన చేసింది. ఇది 2024 ఏప్రిల్ 1 నుంచి వర్తిస్తుందని ఐఆర్ డీఏఐ వెల్లడించింది. అన్ని వయసుల వారికి ఆరోగ్య భద్రత కల్పించడమే తమ ఉద్దేశం అని స్పష్టం చేసింది. తమ తాజా నిర్ణయం ద్వారా... ఇకపై బీమా కంపెనీలు వృద్ధులు, విద్యార్థులు, పిల్లలు, గర్భిణీ స్త్రీలు, ఇలా వివిధ వర్గాల వారికి ప్రత్యేకంగా బీమా పాలసీలు రూపొందించే అవకాశం ఉంటుందని ఐఆర్ డీఏఐ వివరించింది. అంతేకాదు, బీమా విధానంలో ఇటీవల తెచ్చిన మార్పులతో ఇక మీదట బీమా కంపెనీలు క్యాన్సర్, గుండె, మూత్ర పిండాల వైఫల్యం, ఎయిడ్స్ వంటి ప్రమాదకర జబ్బులతో బాధపడేవారికి బీమా పాలసీలు నిరాకరించడం కుదరదు. ఇంతకుమునుపే వున్న కొన్ని వ్యాధుల విషయంలో హెల్త్ ఇన్సూరెన్స్ వెయిటింగ్ పీరియడ్ ను 48 నెలల నుంచి 36 నెలలకు తగ్గిస్తున్నట్టు ఐఆర్ డీఏఐ తన నోటిఫికేషన్ లో పేర్కొంది. అంతేకాదు, పాలసీ సమయంలో ఆ వ్యాధులను పాలసీదారు వెల్లడించినా, వెల్లడించకపోయినా 36 నెలల తర్వాత ఆయా క్లెయిమ్లను తిరస్కరించడానికి ఇకపై వీల్లేదు.
ముఖ్యంగా, పాలసీదారులు ఆసుపత్రిలో చేరినప్పుడు వారికి ఆసుపత్రి ఖర్చులను భర్తీ చేసేందుకు బీమా సంస్థలు నష్టపరిహారం విధానం అవలంబిస్తుంటాయి. అయితే ఈ నష్టపరిహారం విధానంపై కేంద్రం నిషేధం విధించింది. ఇకమీదట బీమా కంపెనీలు తమ కవరేజిలో ఉన్న వ్యాధితో బాధపడే వ్యక్తికి స్థిరమైన ఖర్చులను అందించాల్సి ఉంటుంది. ప్రయోజన ఆధారిత పాలసీలను మాత్రమే వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావాల్సి ఉంటుంది.



## ఓటింగ్‌పై అవగాహన

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** కోరుట్ల డివిజన్ కేంద్రంలోని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కార్యాలయం కౌన్సెలింగ్ కేంద్రంలో సీనియర్ సిటీజెన్లకు, పెన్షనర్లకు ఆదివారం ఓటింగ్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీనియర్ సిటీజెన్స్ సంఘం రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యంగా 85 ఏళ్ళు నిండిన వయోధికులకు, 40 శాతం పై బడిన అంగవైకల్యం ఉన్న వారికి ఇంటి నుంచే ఓటింగ్ సౌకర్యం ఉందన్నారు. ఫారం 12 డి ద్వారా దరఖాస్తు చేసుకొని 100 శాతం సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పబ్బా శివానందం, గంటేడి రాజ్ మోహన్, ఎం.డి.సైఫోద్దీన్, నల్ల లక్ష్మీ నారాయణ, రాజయ్య, లక్ష్మీకాంతం, బాపురెడ్డి, చిన్నమల్కయ్య, శ్రీరాములు పాల్గొన్నారు.



## హోటల్ ప్రారంభం

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** గాజులరామారం డివిజన్ పరిధి, ఒక్షిత్ ఎంక్లేవ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ అతిథి కిచెన్ హోటల్ ని ఆదివారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు గణేష్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి, రవీందర్, వేణు వల్లపు, ప్రసాద్, అలీభాయ్, సురేందర్, కృష్ణాగౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థికసాయం

**తెలంగాణ ప్రభ (ఇల్లంతకుంట ) :** మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన దొంతి శంకర్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న గడ్డమీది శ్రీనివాస్ మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. 25కేజీ బియ్యం, 5 కేజీల నూనె అందజేశారు. గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ సహాయం అందిస్తామన్నారు. కార్యక్రమంలో కొ మ్ము కనుకాయ్య, దొంతి శంకర్, దొంతి బాలయ్య, దొంతి అశోక్, దొంతి పర్శరాం, సమ్మెట వెం కటేశం, ఉత్కం అంజయ్య, గడ్డమీది వీరేశం, గడ్డ మీది మహేష్ , గడ్డమీది గౌతమ్, గడ్డమీది ప్రశాంత్, సాయిప్రసాద్, రాకేష్ పాల్గొన్నారు.



## నిజాలు తెలుసుకుని మాట్లాడాలి

### పోచారంపై మండిపడిన పుప్పాల శంకర్

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండల కేంద్రంలో ఆదివారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోతంగల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పుప్పాల శంకర్ మాట్లాడుతూ.. శనివారం జరిగిన ఎంపీ ఎలక్షన్లో రోడ్ షో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి డబుల్ బెడ్ రూమ్ బిల్లులు ఇవ్వలేకపోతే ప్రాణా త్యాగం చేస్తాని మాట్లాడటం సబాబు కాదన్నారు. 11వేల మందిలో ఎంతమంది లబ్ధిదారులకు బిల్లులు ఇచ్చారో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలని అడిగి తెలుసుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో లేరని ఏదో మనోభావానికి గురై ఇష్టరాజ్యాంగ మాట్లాడం సరికాదన్నారు. గతంలో డబుల్ బెడ్ రూమ్ పేరు చెప్పి ఇసుక దోచుకున్న వ్యక్తులు మీ నాయకులు కాదా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోతంగల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లోకి వెళ్దాం రండి బిల్లులు ఎక్కడ నిలిచిపోయాయో ఎవరి వద్ద ఉన్నాయో? లబ్ధిదారులే చెప్తారని అని మండిపడ్డారు. సమావేశంలో గ్రామ కమిటీ అధ్యక్షులు పుల్కంటి సాయిలు డిసీసీ డెలిగేట్ సుంకిని నుమంతు బజరంగ్ దత్తు వీరుకొండ మైనార్టీ నాయకులు ఆయా గ్రామాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మన అమ్మకు... మనసారా.. మనశారే..

### సామూహిక లలితా పారాయణం

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా కోరుట్ల వాసవీ వెల్ఫేర్ వనితాశక్తీ ఆధ్వర్యంలో స్థానిక కోటి నవదుర్గా ఆలయం దుర్గా దేవికి మన అమ్మకు మనసారా.. మన శారే.. కార్యక్రమం నిర్వహించారు. గత కొన్ని రోజులుగా పలు ఆలయాల్లో అమ్మవారికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ వ్యాపార వేత్త ఎలిమి నర్సింహగుప్తా, లక్షి దంపతులు..చీర, శారె, ఓడి బియ్యం సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు సాముహిక లలితా పారాయణం చేశారు. కార్యక్రమంలో వనిత క్లబ్ సభ్యురాలు నీలి అనురాధ, కొత్త శోభరాణి, మంచాల పద్మ, దొంతుల రాధిక, మేడి వజ్రమాల, నీలి లక్షి , నీలి స్వప్న, నీలి గాయత్రి, బూస మాధురి, నీలి శ్రీదేవి, నీలి రమా పాల్గొన్నారు.



# గీతా కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

- కాలిన చెట్లను సంరక్షించే మార్గాలు అన్వేషించాలి
- తాడూర్‌లో కాలిన తాడిచెట్లను పరిశీలించిన వినోద్ కుమార్
- వర్షాకాలంలోగా తాటిచెట్లు చిగుర్లు రాకుంటే వీటి స్థానంలో పొట్టి తాళ్ళు పెట్టిస్తా
- గీతా కార్మికులు ఉపాధి కోల్పోయారు
- ప్రభుత్వం తక్షణమే సాయమందించాలని కలెక్టర్‌కు ఫోన్





**తెలంగాణ ప్రభ, (తంగళ్ళపల్లి) :** తాటివనం కాలిపోవ డంతో కల్లు గీసుకుని జీవనోపాధి పొందే గీతా కార్మి కులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. ఆదివారం తంగళ్లపల్లి మండలం తాడూర్ ఎల్లమ్మ దేవాలయం వద్ద తాటివనం దగ్గమైన ప్రదేశాన్ని బీఆర్ఎస్ నాయకులు, గీతకార్మికులతో కలిసి ఆయన పరిశీలించారు. కాలిన తాటి చెట్లను పరిశీలించి వెంటనే హార్టికల్చర్ వైస్ చాన్స్ లర్ నీరజ గారితో ఫోన్లో మాట్లాడుతూ కాలిన తాటి చెట్లను ఏ మేరకు రక్షించవచ్చు, వెంటనే శాస్త్రవేత్తలను పంపించి కాలిన తాటి చెట్లను పరిశీలించే విధంగా చూడాలని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ తో మాట్లా డుతూ తాటి చెట్లు దగ్దమై గీతకార్మికుల ఉపాధి పోయిందని వెంటనే వారిని ఆదుకోవాలన్నారు. కాలిన తాటిచెట్లు వర్షాకాలంలోగా చిగురించకుంటే గతంలో నేను బీహార్ రాష్ట్రంలోని పాట్నా నుంచి పొట్టి తాటి విత్తనాలు తెప్పించి కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని గీతకార్మికులకు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.ఇప్పుడు కూడా పొట్టి తాటి విత్తనాలను నా సొంత ఖర్చులతో తీసుకురావడంతో పాటు ఒక వేళ నర్సరీలలో పొట్టి తాటి మొక్కలు దొరికిన కూడా కాలిన తాటి చెట్ల ప్రదేశంలో నాటించడం జరుగుతుం దని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎంపీపీ మానస రాజు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, గీతా కార్మికులు పాల్గొన్నారు.



## శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం ప్రారంభం

**హాజరై ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద**

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** దుండిగల్ మున్సి పాలిటీ పరిధి బహదూర్ పల్లి లో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ వివేకా నంద ముఖ్యఅతిథిగా హాజరై కలియుగ శ్రీనివాసు డికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడు తూ కలియుగ శ్రీనివాసుడి దయ, కరుణా కటా క్షాలు అందరిపై ఉండాలని అన్నారు. కార్యక్రమం లో శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపకులు పివి కృష్ణారావు, దుండిగల్ మున్సిపల్ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు, కౌన్సిలర్లు భరత్, నవనీత మల్లేష్, సీనియర్ నాయకులు సగిడి శ్రీనివాస్, బాలరాజు యాదవ్, కృష్ణయాదవ్, నాయికోటి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగంపై అవగాహన

### తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో కళ ప్రదర్శనలు

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** ఓటు హక్కు వినియోగంపై తెలంగాణ సాంస్కృతిక సారథి ఎడమల శ్రీధర్ రెడ్డి కళాబృందంతో రాజన్న సిరిసిల్ల జిల్లాలో కళ ప్రదర్శన ఇచ్చారు. సిరిసిల్ల పట్టణం లోని విద్యానగర్, గీతానగర్ చౌరస్తలో లో ఆదివారం కళా కారులు తమ కళ ప్రదర్శనను ప్రదర్శిం చారు. ఆటపాటల ద్వారా ప్రజలకు అవగా హన కల్పించారు. ఓటు హక్కు మన అందరి హక్కు అని, రాజ్యాంగం ద్వారా కల్పించిన ఓటు హక్కును భారత దేశంలోని పౌరులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసు కోవాలన్నారు. రాష్ట్రంలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఓటర్లు విధిగా తమ ఓటు హక్కు వినియో గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో కళాకారులుల శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, వంతడుపుల గణేష్, గుగ్గిళ్ల పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.



## 'బేసిక్స్ ఆఫ్ రీసెర్చ్ మెథడాలజీ, ప్రాజెక్ట్ రిపోర్ట్' పుస్తకం ఆవిష్కరణ

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన కామర్స్ అధ్యాప కుడు డాక్టర్ బూర్ల నరేశ్, కరీంనగర్ కు చెందిన కామర్స్ అధ్యాపకుడు డాక్టర్ గుండా శ్రీనివాస్ లు రచించిన "బేసిక్స్ ఆఫ్ రీసెర్చ్ మెథడాలజీ & ప్రాజెక్ట్ రిపోర్ట్ "పుస్తకాన్ని ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్, హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ శ్రీనివాస్ మూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రతి ఒక్కరికీ పరిశోధన పరిజ్ఞానం అవసరమని ఈ పుస్తకం తెలంగాణలోని అన్ని విశ్వ విద్యాలయాల బి.



కామ్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు వై. రామ కృష్ణ, వి.శ్రీకాంత్, అనంత కుమార్, డాక్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## వివాహానికి హాజరైన రవీందర్‌రెడ్డి

**తెలంగాణ ప్రభ (వర్ని) :** వర్ని మండలంలోని శంకో ర గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సరిచంద్ కుమారుడి వివాహానికి బాన్సువాడ కాం గ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ ఉమ్మడి రాష్ట్ర ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు ఎల మంచిలి శ్రీనివాస్ రావు ఎంపీపీ వీర్రాజు, భానోత్ రమేష్ హాజరై వధువరులను ఆశీర్వదించారు.



## ఘనంగా మల్లన్నస్వామి జాతర

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ అనుబంధ గ్రామమైన ఎకిన్‌పూర్‌లో ఆదివా రం శ్రీ మల్లన్న స్వామి జాతర ఘనంగా నిర్వహించా రు. ఈ ఉత్సవాలలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని స్వామివారికి ప్ర త్యేక పూజలు నిర్వహిం చారు. అలాగే కోరుట్ల మండలంలోని ఐలాపూర్ గ్రామంలో శ్రీ సత్యానంద మహర్షి ఆశ్రమంలో జరిగిన రాధాకృష్ణుల కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం కోరుట్ల పట్టణంలో 17 వా ర్డ్ లో గల మహదేవ స్వామి మందిరంలో హనుమాన్ దీక్ష స్వాములకు 17 వార్డ్ మాజీ కౌన్సిల ర్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సోగ్రాబి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు చేతులమీదుగా స్వాములకు భక్తులకు పండ్లు పంపిణీ చేశారు.

## బీజేపీ శక్తి కేంద్ర ఇన్చార్జిల, ముఖ్య కార్యకర్తల సమావేశం

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** కోరుట్ల పట్టణంలో భారతీయ జనతా పార్టీ శక్తి కేంద్ర ఇంచార్జ్ లు, ముఖ్య కార్యకర్తల సమావేశంలో కోరుట్ల పట్టణ ఎన్నికల ఇంచార్జ్ వద్దేపల్లి శ్రీనివాస్ , పట్టణ అధ్య క్షులు బింగి వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశంలో వద్దేపెల్లి శ్రీనివాస్ మాట్లా డుతూ బీజేపీ అభివృద్ధి పథకాలను, ప్రధాని నరేంద్ర మోడీ నాయక త్వాన్ని ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వ హించాలని మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, కౌన్సిలర్లు మడవేని నరేష్, పెండం గణేష్, జిల్లా అధికార ప్రతినిధిలు తిరుమల వాసు, లక్ష్మీనారా యణ, జిల్లా కార్యవర్గ సభ్యులు మహేష్, జక్కుల జగ దీశ్వర్, సాడిగే మహేష్, సాగర్, నవీన్, సాయి చంద్, శక్తి కేంద్ర ఇంచార్జ్ లు పాల్గొన్నారు.





## వైభవంగా శ్రీమేడలమ్మ కేతమ్మ బోనాల జాతర

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని మున్సిపల్ విలీన గ్రామమైన యాకి న్‌పూర్ గ్రామంలో ఆదివారం శ్రీమేడలమ్మ కేత మ్మ సహిత మల్లికార్జున స్వామి ఆలయంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న ఆలయ ఉత్సవా లలో భా గంగా ఆదివారం బోనాల సమర్పించా రు. భక్తులు భారీ సంఖ్యలో హాజరై మొక్కులు చె ల్లించుకున్నా రు. ఉదయం నుండి ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో క్యూ కట్టారు. గ్రామ విడిసి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా అన్నదానం వి జయవంతమైనట్లు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఫ్రీడమ్ బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో జాతరకు హా జరైన భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కోరుట్ల మండలం లోని అనేక గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ - కాలుష్యం

## రీ-సైక్లింగ్‌తో కళాకృతులు

**ప్లాస్టిక్ అనే పదం గ్రీకు భాష నుంచి వచ్చింది. గ్రీకు పదమైన 'ప్లాస్టికోస్' నుండి ప్లాస్టిక్ అనే పదం ఉత్పత్తి అయింది. 'ప్లాపికోస్' అంటే 'అచ్చు' లేదా 'అచ్చు వేయగల సామర్థ్యం' అని అర్థం చెప్పవచ్చు. పాలిమర్ లను ప్రధాన పదార్థంగా ఉపయోగించే వాటినే ప్లాస్టిక్ లు అంటారు. సింథటిక్ లేదా సెమీ సింథటిక్ పదార్థాల విస్తృత శ్రేణినే ప్లాస్టిక్ గా రూపొందుతుంది. ప్లాస్టిక్ ను ఉత్పత్తి చేయడంలో చవకగా తయారవుతుంది. ఎక్కువ కాలం మన్నిక కలిగి ఉంటుంది. తేలికగా ఉంటుంది. వాడుకోవడానికి శుభ్రంగా ఉంటుంది. సహజ వాయువు, పెట్రోలియం ల వంటి శిలాజ ఇంధనాల నుండి వచ్చే రసాయనాల తోనూ ప్లాస్టిక్ లు తయారుచేయబడతాయి.**

పాలిమర్ ఫిజిక్స్ యొక్క పితామహుడు గా పేరు పొందిన రసాయన శాస్త్రవేత్త పేరు "హర్మన్ మార్క్', న్యూయార్క్ లోని లియో బాక్ ల్యాండ్ మొదటి సారిగా ప్లాస్టిక్ అనే పదాన్ని 1907 లో రూపొందించారు. 20వ శతాబ్దంలో ప్లాస్టిక్ సాధించిన విజయాన్ని ఆక్రమించుకున్న స్థలాన్ని అంచనా వేయలేనంతగా పెరిగింది. కేవలం 2020 లోనే 400 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అయింది. ప్లాస్టిక్ తన ప్రపంచాన్ని విస్తృతంగా పెంచుకుంటూ పోయింది.

సహజ రబ్బరు సెల్యులోజ్, కొల్లాజేన్ వంటి పదార్థాల రసాయన మార్పుల వలన ప్లాస్టిక్ గా మారతాయి. పందొమ్మిదో శతాబ్దంలో పారిశ్రామిక విప్లవంలో భాగంగా రసాయన శాస్త్రం అభివృద్ధి చెంది ప్లాస్టిక్ కనుగొనబడింది. ఇంత ఆనందంగా కనుగొనబడ్డ ప్లాస్టిక్ భూమిలో కలవడానికి ఎక్కువ సంవత్సరాలు పడుతుండడం వలన కష్టాలు మొదలైనాయి. భూమిని కప్పేసినట్లుగా ప్లాస్టిక్ కవర్లు తుట్టెలు తుట్టెలుగా ఉండటం మూలంగా భూమి లోపలి పొరల్లో ఉండే జీవులు చనిపోతున్నాయి.

**1907 లో బేకలేట్ చే ఆవిష్కరింపబడ ప్లాస్టిక్ నేడు మానవ మనుగడదే కాదు ప్రతి జీవి మనుగడకూ చేటుగా మారింది. ప్లాస్టిక్ తో డబ్బాలు, కవర్లు, బకెట్లు, మగ్గులు, ఆహారపదార్థాలు నిలవచేసుకునే ప్రతి వస్తువూ తయారవుతోంది. పూర్వం రాగి, ఇత్తడి, స్టీలు వంటి వాటి స్థానాన్ని ప్లాస్టిక్ పూర్తిగా ఆక్రమించేసింది. అంతే కాక మామిడాకులు, పూలగుత్తులు**




**సైతం ప్లాస్టిక్ తో తయారవుతున్నాయి. ఇదంతా చూసిన సాహిత్యాకారులు ప్లాస్టిక్ నవ్వులే వచ్చేశాయి అని కవిత్వీకరిస్తున్నారు. చైనా తయరీ ప్లాస్టిక్ బొమ్మల్లో అధిక విష రసాయనాలున్నాయని చెప్పండంతో చాలా మంది పిల్లలకు వాటిని ఇవ్వడం లేదు. 20వ శతాబ్దం చివరి నాటికి ప్లాస్టిక్ భూప్రపంచంలో తన ఆధిపత్యాన్ని ప్రదర్శించి అందర్నీ తన కవచం కిందికి లాక్కునే సూచనలున్నాయి.**

ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ ఉత్పత్తి 1950వ సంవత్సరంలో ఒకటిన్నర మిలియన్ మెట్రిక్ టన్నులు ఉన్నట్లుగా లెక్కల్లో తేలింది. అదే 2018 వ సంవత్సరం నాటికి దాదాపుగా 4.8 మిలియన్ మెట్రిక్ టన్నులకు చేరుకున్నదని అంచనా వేస్తోంది. ఎవరెస్ట్ శిఖరం మీద సైతం ప్లాస్టిక్ వ్యర్థాలు గుట్టల్లా పేరుకుంటూ ఉన్నాయని పర్యావరణ వేత్తలు పేర్కొంటున్నారు. ప్రపంచం లోని సముద్రాల్లో సైతం ప్లాస్టిక్ వ్యర్థాలు కొండల్లా అడ్డుకుంటున్నాయని వాపోతున్నారు.

**భూమి, నీరు, లను ప్లాస్టిక్ కాలుష్యం ప్రభావితం చేస్తున్నది. ఆకాశం లోకి కూడా అనేక ఉపగ్రహాలను పంపడం వలన కూడా ఎన్నో వ్యర్థాలు చేరుకుంటున్నాయి. నదులు, చెరువులు, వాగులు, వంకలు, కాలువలు, సముద్రాలు, సరస్సులు అన్నీ ప్లాస్టిక్ కు బలవుతున్నాయి. ప్లాస్టిక్ చెత్త, కాలవల్లో అడ్డం పడటం వలన వీరు సరిగా పారకపోవడం వల్ల పంటలకు సరిగా నీరు అందక ఎండిపోతున్నాయి. అదే విధంగా డ్రైనేజి కాల్వలకు ప్లాస్టిక్ నిల్వలు అడ్డుపడటం వలన మురుగు నీరు సరిగా ప్రవహించక రోడ్ల మీదకు పొంగి పోర్లి అనేక జబ్బులకు దారి తీస్తోంది. చెరువుల్లో పూడికలు నిండిపోయి ఎక్కువ వాన నీరు నిలవటానికి అవకాశం లేకుండా ఉంటుంది సముద్రాల్లోకి చేరిన ప్లాస్టిక్ వ్యర్థాల వలన అనేక సముద్ర జీవులు చనిపోతున్నాయి తీర ప్రాంతాల నుండి సముద్రం లోకి ప్రతి ఏటా 1.1 నుండి 8.8 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు చేరుతున్నాయని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు.**

ప్లాస్టిక్ వ్యర్థాలు మూడు రకాలు. కాలుష్యానికి కారణమైన మైక్రో, మాక్రో, మెగా ప్లాస్టిక్స్ అనే మూడు రకాల ప్లాస్టిక్కులు ఉన్నాయి. ఉత్తరార్థ గోళంలో మైక్రో ప్లాస్టిక్ లు, మెగా ప్లాస్టిక్కులు అత్యధిక సాంద్రతతో పేరుకుపోయాయి. ఇంకా ఇవి నీటి నిల్వల చుట్టూ పేరుకుపోయి ఉన్నాయి చెత్తను మోసుకుపోయే వాగులు, ప్రవాహాల వలన ద్వీపాల తీరంలో గుట్టలుగా పేరుకున్నాయి. ప్యాకేజింగ్ వస్తువులు, పాదరక్షలు, ఫిషింగ్ నెట్లు వంటివి ఎన్నో ద్వీపాలలో కనిపిస్తూ ఉంటాయి. అలాగే ఓడల నుండి పడవల నుండి విసిరేయుడిన ప్లాస్టిక్కులు సముద్రాల అడుగున గుట్టల్లా ఉండటం వలన ఎన్నో చేపల మృతికి కారణమవుతున్నాయి.

**ప్లాస్టిక్ వ్యర్థాలతో ప్రాథమిక, ద్వితీయ చెత్తగా వర్గీకరించవచ్చు. ప్రాథమిక ప్లాస్టిక్ వ్యర్తాలంటే వాటి అసలు రూపాలలోనే ఉండేవి. అంటే సీసాల మూతలు సిగరెట్టు పీకలు, మైక్రో బీడ్ ల వంటి వాటిని ప్రాథమిక రూపాలు అనవచ్చు. సీసాల వంటివి విరిగిపోయి చిన్న చిన్న రూపాలుగా మారిపోతే వాటిని క్షీణించిన ప్లాస్టిక్ ద్వితీయ కాలుష్య కారకాలుగా వర్గీకరించవచ్చు. ప్లాస్టిక్ శిథిలాలు 20 మి.మీ ల కంటే ఎక్కువగా ఉంటే 'మైక్రోడెబ్రిన్' అంటారు.**

2004లో జరిపిన ఒక అధ్యయనంలో యూరప్, అమెరికా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా, అంటార్కిటికా వంటి ఖండాలలోని నీళ్ళలో మైక్రో డెబ్రిస్ ఉన్నాయని 'రిచ్చర్డ్ థాంప్సన్' అనే శాస్త్రవేత్త తెలిపారు. పారిశ్రామిక వనరుల నుండి ప్లాస్టిక్ గుళికలు అతిచిన్న ప్లాస్టిక్ ముక్కలుగా విభజించ బడుతున్నాయి. యూనివర్సిటీ ఆఫ్ ప్లె మౌత్ నుంచి థాంప్సన్ చేసిన పరిశోధనలో సముద్రి గర్భంలో ఒక చదరపు కిలోమీటర్ విస్తీర్ణంలో లక్ష ప్లాస్టిక్ కణాలు ఉంటాయని పేర్కొన్నారు. అలాగే సముద్ర ఉపరితలంలో అయితే చదరపు కిలోమీటర్ పరిధిలో మూడు లక్షల ప్లాస్టిక్ కణాలు ఉంటాయని తెలిపారు. అలాగే సముద్రాల అడుగున ఉన్న భూమిపై ఎంత మందంలో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకున్నయనేది కనుక్కోవాలని ప్రయత్నం చేస్తున్నారు. దీని కోసం పదిహేడు దేశాలలోని బీచ్ లలోని ప్లాస్టిక్ గుళికలను సేకరించారు. దక్షిణాఫ్రికా లోని బీచ్ లలోని ప్లాస్టిక్




గుళికలను పరిశీలించినపుడు పురుగు మందుల అణువులు ఉన్నట్లుగా తెలుస్తోంది అంటే అక్కడ అధిక పురుగు మందుల వినియోగం జరుగుతున్నట్లుగా అర్థమవుతోంది. తీరాలకు 300 కి.మీ ల దూరంలోనీ సముద్రాల అడుగున ఉన్న భూమి పై ప్లాస్టిక్ ఎంత మేరకు పేరుకున్నదో ఖచ్చితంగా లెక్కలు కడితే గానీ కాలుష్యం ఎంత తీవ్రంగా ఉన్నదో తెలుస్తుంది. భూమి యొక్క సముద్ర అడుగు భాగంలో దాదాపు 14 మిలియన్ టన్నుల మైక్రో ప్లాస్టిక్ ఉన్నాడని ప్రస్తుత అంచనా.

**ప్లాస్టిక్ కాలుష్యం అనేది ప్రపంచం యొక్క ప్రధాన సమస్య. ఈ సమస్య ఏటేటా పెరుగుతున్నది ప్లాస్టిక్ భూతం నివాసాలను, ఆవాసాలను దెబ్బ తీస్తున్నది. మానవ జీవితాలను నేరుగా ప్రమాదం లోకి నెట్టి వేయగల సామర్థ్యం కలిగి ఉన్నది. పర్యావరణ వ్యవస్థ క్షీణించటంతో పాటు పర్యావరణ ఒత్తిళ్ళు మరియు సామజిక, ఆర్థిక ప్రమాదాలను తెచ్చి పెడుతుంది.**

ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించడానికి అన్ని దేశాలూ కంకణం కట్టుకున్నాయి. ఎన్నో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాయి. ప్లాస్టిక్ కాలుష్యం వలన వచ్చే ఉపన్యాసాలు, వ్యాసాలు, రచనలు విద్యార్థుల చేత చేయించి వారిని చైతన్య పరుస్తున్నాయి. కొంత ప్లాస్టిక్ సామగ్రిని రీ-సైక్లింగ్ చెప్పాలంటే సమస్యకు పూర్తి పరిష్కారం కాదు. రీ-సైక్లింగ్, రీప్రాసెసింగ్ అనేవి పరిణామ తీవ్రతను తగ్గిస్తాయి. రీ-సైక్లింగ్ యూనిట్లకు ప్రభుత్వం నుండి సబ్సిడీ లభిస్తున్నది. అయితే ఇన్నీ చర్యలు తీసుకునే బదులు ప్లాస్టిక్ తయారినే నిషేధిస్తే మంచిది కదా! ఎవరికైనా ఈ ఆలోచనే కలుగుతుంది. సింథటిక్ ప్లాస్టిక్ ఉత్పత్తుల వలన వన్య ప్రాణులకూ నష్టం కలుగుతోంది.

**ప్లాస్టిక్ సీసాలలో నీళ్ళను అమ్మడం కొనడం కూడా ప్రధాన సమస్య. తిరిగి ఉపయోగపడని ప్లాస్టిక్కులను వదిలించుకోవాలి. మైక్రోబీడ్ లను బహిష్కరించాలి. కొన్నిటిని రీ-సైక్లింగ్ చేయాలి. ఇలాంటి సూత్రాలను పాటించటం వాళ్ళ ప్లాస్టిక్ కాలుష్యం తగ్గే అవకాశముంది.**










